## ముగిసిన గ్రూప్-3 పరీక్షలు : తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది పరిశీలించి పలు సూచనలు చేశారు. కాగా కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 19941 మంది అభ్యర్థులకు గాను 9880 మంది హాజరు కాగా, 10058 మంది గైర్హజరయ్యారని వివరించారు. సగటున 49.54 శాతం హాజరు నమోదైందన్నారు.




# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 19 నవంబరు, 2024 | పేజీలు :8


# ఉపాధికోసం తల్లడిల్లుతున్న స్థానిక యువత..

ఉపాధిలేక కొందరు కొట్టు మిట్టాడుతు
మరి కొందరు ఇంట్లో వారికే ఉపాధి..
ఆర్థికంగా బలంగా ఉన్నవారికే అండగా
నిలుస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు..
ఉపాధి అవకాశాలను కల్పించాలంటున్న
నిరుపేద యువత..

**ప్రజాపక్షం/ముధోల్ :** స్థానికంగా ఉంటున్న యువకులకు ఉపాధి కల్పనలు లేక నిరుద్యోగంతో కోట్టుమిట్టాడుతూన్నారు.డిగ్రీ ఆపై ఎంత చదువుకున్న వారున్న కొందరు వ్యవసాయ కూలీలుగా,మరి కొందరు తదితర పనులలో కూలీలుగా పనిచేస్తూ తమ కుటుంబాన్ని నెట్టుకుంటూ జీవితం కొనసాగిస్తున్నారు.మరి కొందరు ఇక్కడ ఉపాధి అవకాశాలు లేక పట్టణ ప్రాంతాలకు,విదేశాలకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు.తమ కుటుంబాన్ని వదిలి బయట ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితులున్న కొందరు ఇక్కడే ఉంటూ అడుగడుగున సమస్యలను ఎదుర్కొంటూ జీవన భారం మోపుకుంటున్నారు.ప్రభుత్వం కార్యాలయాల్లో ఔట్ సోర్సింగ్,కాంటాక్ట్ విభాగాంలో చిన్న చితక ఉద్యోగాలు చేసుకుంటూ బతుకుదామంటే వాటిపై పడుకుబలి ఉన్న వారిదే పెత్తనం నడుస్తోంది.ఉపాధి లేక కొందరు కొట్టుమిట్టాడుతుంటే మరి కొందరికి ఆర్థికంగా వనరులున్న ఒకే కుటుంబంలో ఉన్నంత వారికి ప్రభుత్వ కార్యాలయాలో,అను బంధ సంస్థల్లో ఉగ్యోగాలు చేసుకుంటున్నారు.అంతే కాకుండా ఇటు ఉద్యోగం చేసుకుంటూ బయట వ్యాపారం సైతం కొనసాగిస్తున్నారు.కనీస అర్హతలు లేకున్నా వారిని పనిలో పెట్టుకుంటూ కొందరూ అధికారులు,కాంట్రాక్టర్లు నిరుపేదలపై దయచూపడం లేరని ఆవేదన చెందుతున్నారు.ఇలా అయితే అందరు ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యం ఆర్థికంగా బలంగా ఉన్న వారికి మరో ఆర్థిక అవకాశం కల్పించడం కంటే నిరుపేదలను ఎంతో కొంత ఉపాధి కల్పించి వారి ఎదుగుదలకు సహాయపడాలి.ప్రభుత్వాలైన నిరుపేదల పట్ల దయతో ఉపాధి మార్గాలను కల్పించాలని లేని యెడల మన సమాజం ఎప్పుడు ఎదుగలేదు.



***డిగ్రీ పూర్తిచేసి వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్న.: విజయ్ కుమార్..**

డిగ్రీ పూర్తి చేసి సుమారు 15 సంవత్సరాలైన ఇప్పటివరకు ఎలాంటి ఉపాధిలేక వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నానని మండల కేంద్రానికి చెందిన విజయ్ కుమార్ అనే నిరుద్యోగి ఆవేదన వెళ్లబుచ్చాడు.నిత్యావసర ధరలు పెరగడం మరింత అధిక భారంగా మారిందన్నారు.తమలాంటి వారికీ ఉపాధి కల్పిస్తే కుటుంబ జీవనం ఎంతో కొంత నెట్టుకోవొచ్చని పేర్కొన్నారు.ఉన్న వారికే ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తమ లాంటి వారిపై దయచూపక పోవడం సరికాదన్నారు.మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో,అనుబంశ సంస్థల్లో ఆర్థికంగా ఉన్న వారికీ ఒకే కుటుంబం నుండి భర్తలతో పాటు భార్యలకు కూడా ఉపాధి కల్పించారు.ప్రభుత్వం తమ లాంటి వారికోసం ఉపాధి మార్గాలను కల్పించి ఆదుకోవాలని కోరారు.



***ఏపని లేక కుటుంబ పోషణ భారంగా మారింది: సాయి**

ఆర్థిక వనరులు లేకపోవడం ఒక ఇబ్బందైతే ఉపాధి అవకాశాలు లేకపోవడం తమ జీవనానికి తీవ్ర భారం కలుగుతోందన్నారు. చదువుకుని ఉన్న స్థానికంగా తమకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు.జీవనం కొనసాగడానికి ఏదో కూలీ పనులు చేస్తూ బతుకుతెరువు కొనసాగిస్తున్నామని తెలిపారు.మాలాంటి నిరుద్యోగులు ఎంతో మంది ఉన్నారని ప్రభుత్వాలు ఉపాధి మార్గాలను కల్పించాలని విన్నవించారు.

# రాజన్న క్షేత్రానికి మహర్దశ

## ఆలయ, పట్టణ అభివృద్ధికి 127 కోట్ల నిధుల మంజూరు



మచ్చ కిషన్ (దస్తావేజుల లేఖరి)

దశాబ్దాల కాలం తర్వాత వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధితోపాటు పట్టణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం పట్ల ఆనందంగా ఉంది. కేటాయించబడిన నిధులను భక్తుల సౌకర్యార్థం, పట్టణ ప్రజల సంక్షేమం కోసం సద్వినియోగం చేయాలి. నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు. రాజన్న ఆలయ అభివృద్ధికి గత పాలకులు నిర్లక్ష్యం వహించిన మాట నిజం. ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ కు తలమానికమైన రాజరాజేశ్వర స్వామి ఆలయానికి పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల ప్రజలు ఆనంద ఉత్సవాల్లో ఉన్నారు. నిధులను సద్వినియోగం చేసి రాజన్న ఆలయాన్ని దేశంలోనే అత్యుత్తమ ఆలయంగా తీర్చిదిద్దాలి.

### వేములవాడ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ

**ప్రజాపక్షం /వేములవాడ టౌన్:** దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రానికి మహర్దశ నోచుకుంది. రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.127.65 కోట్లు సోమవారం మంజూరు చేసింది. ఈ నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనుంది. గత దశాబ్ద కాలంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న వేములవాడ త్వరలో అభివృద్ధి బాటలో పయణించనుంది. రాజన్న క్షేత్రంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయం. వేములవాడ పట్టణం తో పాటు రాజన్న క్షేత్ర అభివృద్ధికి నిధుల కేటాయింపుకు సహకరించిన జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబులతో పాటు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



అలివేలి రాజేందర్
(ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి)

## వరి కోత దశకు వచ్చిన తరువాత
# యంత్రాలు వినియోగించాలి



అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** వరి పొలం పూర్తి కోత దశకు వచ్చిన తర్వాత మాత్రమే యంత్రాలు వినియోగించి పంట కోయించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి వ్యవసాయ, సహకార, గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖల అధికారులు, హార్వెస్టర్ వాహనాల యజమానులతో ఖరీఫ్ వారి కోతలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతలు సాగుతున్నందున హార్వెస్టర్ల యజమానులు పంట పూర్తిగా కోతకు వచ్చిన తర్వాత కోయడం ద్వారా తేమ శాతం, తాలు, గడ్డి లేకుండా నాణ్యమైన పంట వచ్చే అవకాశం ఉందని, తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తెలిపారు. రైతు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రానికి వెళ్లి రైతులకు తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు బిక్కు, రబ్బాని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, వ్యవసాయ శాఖ, అధికారులు, హార్వెస్టర్ల యజమానులు పాల్గొన్నారు.

# సంక్షేమం , అభివృద్ధి- కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..!

## అర్ధ రహిత విమర్శలు మానుకోవాలి



**ప్రజాపక్షం/రామగిరి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తుందని రాజకీయ ప్రయోజనాల కోసంబిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్ధ రహిత విమర్శలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హితువు పలికారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు సోమవారం వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మంథని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అహర్నిషలు కృషి చేస్తున్న శ్రీధర్ బాబుకు మంథని నియోజకవర్గం ప్రజలు వరుసగా ఎమ్మెల్యేగా గెలిపిస్తూ పట్టం కట్టడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2014 లో ఒక్కసారి ఉద్యమ పార్టీ అప్పటి టీ. ఆర్. ఎస్ పార్టీ అభ్యర్థికి ఒక్కసారి ఇక్కడి ప్రజలు అవకాశం కల్పించారే తప్ప శ్రీధర్ బాబు పై వ్యతిరేకతతో కాదని బీ. ఆర్. ఎస్ నేత పుట్ట మధు గుర్తెరగాలని సూచించారు. బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి నిరంతరమైన ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. రాజకీయ ఉనికి కోసమే మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందన్నారు. కళ్ళు ఉన్న చూడలేని కాబోదులుగా ప్రతిపక్ష పార్టీల నాయకులు మారారన్నారు. కాంగ్రెస్ పార్టీ బిక్షతోనే పుట్ట మధు, చల్లా నారాయణ రెడ్డి లకు రాజకీయ పదవులు వచ్చాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు పై కాంగ్రెస్ ప్రభుత్వం పై అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం పుట్ట మధు, బిజెపి నేత చల్ల నారాయణరెడ్డి లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నినాదాలు చేశారు. అనంతరం పుట్ట మధు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వైనాల రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, పీ. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపిపి కోలేటి మారుతి, జిల్లా కార్యదర్శి అన్వర్, రంగు సత్యనారాయణ గౌడ్, గడప కృష్ణమూర్తి,శేవ్వ శంకరయ్య, ఆడేపు రమేష్, పిల్లి శేఖర్, ఎం ఏ రఫీక్, భూంపల్లి రాజయ్య, చొప్పరి శేఖర్, కుక్క రవీందర్, ఎండి ముస్తాక్, బాద్రపు శంకర్, యూసుఫ్ లల్లు, మల్యాల మహేష్, దాసరి గట్టయ్య, తొగరి అశోక్, అనవేనా లక్ష్మి రాజం, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ

## అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** జగిత్యాల రూరల్ మండలం ఆంతార్గం, నర్సింగాపూర్, జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ మరియు ధరూర్ గ్రామాల ఐకెపి ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత ఆకస్మిక తనిఖీచేశారు. ఆరబెట్టి న ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు. తప్ప, తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లులు, మంచినీరు అం దుబాటులో ఉండేలా చూసుకోవాలని ధా న్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశించారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/బాన్సువాడ:**రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ రైతుల ఖాతాలో వేసినందుకు సోమవారం బాన్సువాడలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు స్థానిక రైతులు, నాయకులతో కలిసి ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలోరెండులక్షల రుణమాఫీ చేయడంతో పాటు, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 ఇచ్చి మాట నిలబెట్టుకుందన్నారు. రైతులకు బోనస్ ధర కల్పించడంతో రైతుల కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, నాగులుగామా వెంకన్న గుప్తా, ఎజాస్, నర్సింలు, దాసరి శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, గొల్ల వెంకన్నయాదవ్, మన్నాన్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుచూస్తున్న రైతులు; ఊరిస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/నందిపేట్ :**తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో రైతులకు క్వింటాలు సన్న రకాలైన వడ్లకు బోనస్‌గా రూ. 500 ఇస్తామని చెప్పింది. కానీ ఇంత వరకు ఒక్క రైతుకు బోనస్ డబ్బులు రాలేవు. ఇది చూస్తే ప్రభుత్వం ప్రకటనలతో ఊరిస్తూ రైతులను మభ్యపెడుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. సన్నాలకు ఇస్తామన్న బోనస్ హుళక్కేనా అని అందరు అంటున్నారు. ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న రైతుల కల కలగానే మిగిలిపోతుంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వరి కోతలు పూర్తవుతున్నాయి. రైతులు కోసిన వరి ధాన్యాన్ని బాగా ఎండబెట్టి తేమ శాతం 1415 వరకు వచ్చేలా చేసి కొనుగోలు కేంద్రాలలో అమ్ముకున్నారు. దీనికి తోడు రైస్ మిల్లర్లు చెన్ని, వడ్లు తేమగా ఉన్నాయని, తరుగు వచ్చిందని రెండు నుంచి మూడు కిలోలు ఒక్కొక్క బస్తాకు కోత విధిస్తున్నారు. వరి పంట నారు పోసిన దగ్గరి నుంచి కోతకు వచ్చే వరకు అకాల వర్షాలు, చీడ పీడల నివారణకు పురుగు మందుల పిచికారి వేలాది రూపాయలు ఖర్చు అయ్యాయని, బోనస్ డబ్బులు వస్తే ఈ నష్టం భర్తీ చేసుకుందామని ఆశతో ఎదురుచూస్తే నిరాశే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనస్ కోసం ఎరక్కపోయి ఇరుక్కున్నామని రైతులు బాధతో విన్నవించుకున్నారు. అందుకే రబీలో స్వల్పకాలిక, తొందరగా కోతకు వచ్చే వరి వంగడాలు వేయాలని నిర్ణయించుకున్నామని రైతులు అంటున్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి స్పందించి వెంటనే సన్నాలకు బోనస్ డబ్బులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

# బడుగు, బహీన వర్గాల నాయకుడు టిపిసిసి డెలిగేట్...

## మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా



**ప్రజాపక్షం /మెట్ పల్లి:** బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే నాయకుడు టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, అని ఆయనను నమ్మిన వారిని ఉన్నత స్థానాల్లో ఉంచుతాడని కాంగ్రెస్ పార్టీ మాజీ మెట్ పలిల పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు, సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎందరో ఆశించినప్పటికి మున్నారు కాపు సామాజిక వర్గానికి చెందిన కూన గోవర్ధన్ కు కేటాయించి మున్నూరు కాపు (బీసీ) వర్గానికి న్యాయం చేస్తాడు. సిఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి , చేక్కులను మంజూరు చేయిస్తూ కోరుట్ల నియోజకవర్గం పై తనదైన స్థాయిలో చెరగని ముద్ర వేసుకుంటున్నాడని నియోజకవర్గ అభివృద్ధి ఆయన తోనే సాధ్యం అని అన్నారు, త్వరలోనే కల్వకుంట్ల సుజీత్ రావు సారథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు, సహకారంతో ముస్లీం కమ్యూనిటీ కి చెందిన షాదిఖాన ఉర్దూ వీడియం పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని తెలిపారు.

# రూ.5,000 ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండల కాట్నపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కట్టెకోల లచ్చయ్య ఆదివారం గుండెపోటుతో మరణించగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పశ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలలో వారికి అవకాశం కల్పించడంతో వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్‌గా ఎగ్గేటి సదానందం



**ప్రజాపక్షం/జమ్మికుంట:**ఇటీవల ప్రకటించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీలో మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎగ్గేటి సదానందం డైరెక్టర్‌గా నియామకమయ్యారు. ఎగ్గేటి ఫ్యామిలీ గత 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ వాదులుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. గతంలో ఎగ్గేటి సదానందం తండ్రి కీ.శే.ఎగ్గేటి కొమురయ్య 40 సంవత్సరాల క్రితం ఎస్సారెస్పీ కెనాల్ డైరెక్టర్‌గా పనిచేశాను. ఆ ఫ్యామిలీ నుంచి వచ్చిన సదానందంకు మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా అవకాశం కల్పించడం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తింపు లభించినట్లుగా భావిస్తున్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరింత పార్టీ కోసం కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సంబంధించిన అభ్యర్థులను గెలిపించుకుని సత్తా చాటుతామని సదానందం తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన గంధం మల్లేష్ సమత దంపతుల రిసెప్షన్ వేడుకలు సోమవారం గ్రామంలో నిర్వహించగా ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, తీగల సత్యనారాయణరావు, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల సదానందం,నాగరాజు,గోపాలరావు, రాజనర్సు, సం పత్ రావు, రత్న కొమురయ్య, రత్న రవీందర్, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/ రామగిరి:**కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సోమవారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దిష్టిబొమ్మను బీ. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హత్యకు కుట్ర జరిగిందనే ఆరోపణల పై బగ్గుమన్న బీ. ఆర్. ఎస్ శ్రేణులు శ్రీధర్ బాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, తోట రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పల్లి కి చెందిన సుంచు రమేష్ గత కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, తీగల సత్యనారాయణ రావు, నరెడ్ల సదానందం తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, కోటగిరి శ్రీనివాస్,నరెడ్ల సదానందం,తీగల సత్యనారాయణరావు, ఎస్‌సిసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ,సంపత్ రావు,రత్న కొమురయ్య, బందరపు నారాయణ గౌడ్, బోయిని రాజనర్సు, అల్లాడి గోపాల్ రావు,ఓరుగంటి ఇంద్రయ్య, నాగరాజు,బిక్కినేని ప్రభాకర్ రావు,కోలా విజయ్ గౌడ్, ఆకోజు అశోక్ చారి,తోపాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/గంగాధర్:**కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నియోజకవర్గ యువజన నాయకుడు వొడ్నాల యజ్ఞేష్ పటేల్ మల్లాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి రూ.20 వేల ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తిశేషులు కన్నం గంగయ్య నర్సవ్వ కూతురు యువతి కన్నం పూజ వివాహానికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ సంధర్బంగా కుటుంబ సభ్యులు వొడ్నాల యజ్ఞేష్‌కుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోల ప్రభాకర్, కమటం శ్రీనివాస్, వొడ్నాల వంశీకృష్ణ, కొలపాక స్వామి, అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

# యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కరపత్రం ఆవిష్కరణ,అవగాహన





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చాంబర్‌లో ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌కు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులతో కలిసి డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంటీ బయాటిక్ మందులను క్వాలిఫైడ్ డాక్టర్ వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ప్రకారమే పూర్తి కోర్సు వాడాలని, ఇష్టారీతిన వాడినదానికి సంబంధించిన బ్యాక్టీరియా ఆంటీ బయోటిక్స్ పనిచేయకుండా నిరోధకత పొందుతాయని తెలిపారు. అడిషినల్ జిల్లా వైధ్యాధికారి డాక్టర్ సుధ, పిఓడిటిటి డాక్టర్ ఉమాశ్రీ, పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

**జమ్మికుంట:**హుజురాబాద్ డివిజన్ పరిధిలోని వావిలాల, ఇల్లందకుంట, చెల్పూరు, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్‌వైజర్స్ ఏఎన్ఎంలకు సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంటలో యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్)పై డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు సోమవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మితిమీరిన యాంటీ బయాటిక్స్ వాడడం వల్ల జరిగే దుష్ప్రభావాలపై ప్రజలకు వివరించాలన్నారు. బ్యాక్టీరియా వైరస్‌లు, శిలీంద్రాలు, కాలక్రమంలో మారుతుంటాయి కావున అనవసరంగా యాంటీ బయాటిక్స్ వాడొద్దని సూచించారు. గ్రామాలలో సరైన శిక్షణ లేని వారిని సంప్రదించవద్దని , అర్హత ఉన్న వైద్యుడు సూచించిన మందులు మాత్రమే వాడాలని, ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించాలని సూచించారు. అదే విధంగా సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని డిసిహెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్, శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ అరుణ, సదానందం, విజయ తదితరులున్నారు.

## ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 8 వేల 947 మంది అభ్యర్థులకు 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదివారం ఉదయం జరిగిన మొదటి పేపర్ పరీక్షకు 4557 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4390 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4440 మంది అభ్యర్థులు హా జరు కాగా, 4507 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, సోమవారం ఉదయం మూడో పేపరు పరీక్షకు 4514 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4433 మంది అభ్యర్థులు గైరహాజరయ్యారని , జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన సావిత్రికి నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల వివాహానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్దిక సహాయం అందించి కళ్యాణలక్ష్మి పథకం పేరిట ఆదుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బిక్షపతి, నాయకులు ప్రజాపండరి,గుడిమిశ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొన్నా రు.



## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు

**ప్రజాపక్షం /గొల్లపల్లి :**లోక్ సభ ఎన్నికల్లో మంచి ఓట్లు, సీట్లు సాధించిన బిజెపి స్థానిక సంస్థల సమరానికి సమాయత్తం అవుతుంది కాషాయదళం. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కట్ట మహేష్ సోమవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కట్ట మహేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను గ్రామ గ్రామానికి అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. అంతులేని నిబద్ధత అసమానమైన పోరాట పటిమ ఉన్న నాయకులు కార్యకర్తలున్న మండలంలో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. ఈ నెల 20 నుండి డిసెంబర్ 20 వరకు మండలంలోని 27 గ్రామాల్లో 246 వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మండలంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని నాయకులు గంద్ర ప్రసాద్ రావు, గొల్లపల్లి రాంరెడ్డి, అనుమండ్ల రాఘవరెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మ ణ్, మండల ఉపాధ్యాక్షులు భీమ మహేష్, పట్టణ అధ్యక్షులు సంగెం కళ్యాణ్, మండల అధ్యక్షులు లక్కాకుల వెంకటేష్, గోలి రమేష్, సంకటి గంగరాజం, అనసూరి చరణ్, గాజుల శ్రీదర్, వనపర్తి రాజేందర్, ఎనగందుల రమేష్, బత్తుల శ్రీనివాస్, బండారు నరేష్, దాసరి మల్లయ్య, సిలివేరి తిరుపతి, బండారు శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**మార్షల్ ఆర్ట్స్ తైక్వాండక్ష అండర్19 వయస్సు గల విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలూడి రవికుమార్ తెలిపారు. సంగారెడ్డిలో ఈనెల 16, 17 తేదీలలో 68వ రాష్ట్రస్థాయి అండర్19 విద్యారుథల తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ పోటీలను నిర్వహించారని తెలిపారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆధ్వర్యంలో జిల్లా నుండి విద్యార్థుల బృందం పాల్గొని మూడు బంగారు పతకాలు 3, వెండి పతకాలు 3, కాంస్య పతకాలు 3 సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన విద్యార్థులను జిల్లా ఇంటర్ విద్యాధికారి తన కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ పోటీలలో పాల్గొనడానికి సాంకేతిక నిపుణులు ఫిజికల్ డైరెక్టర్ మాదా ఈశ్వర్, కోచ్లు అబ్దుల్లా ఫారూఖీ, వినోద్‌లు నాయకులు నాయకత్వం వహించారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీలో ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారని వారిని అభినందిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. బాలికల విభాగంలో రాగ పూజిత అండర్ 46 బరువు బంగారు పతకం, బాలుర విభాగంలో అండర్ 68 లో మహ్మద్ రఫ్పీ బంగారు పతకం, అలాగే బాలుర విభాగంలో అండర్ 78లో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి ఎంపికయ్యారని బాలికల విభాగం అండర 42 లో బరీర అనే బాలిక వెండి పతకం, అండర్ 45 బాలుర విభాగంలో మమ్మద్ శరీక్ వెండి పతకం, అండర్ 51 బాలుర విభాగంలో షేక్ ఆర్మఖుద్దీన్‌లు వెండి పతకాలను సాధించారని తెలిపారు. బాలుర విభాగంలో అండర్ 63 లో మహ్మద్ ఫౌజన్‌ఖాన్, బాలికల విభాగంలో అండర్ 68 లో కాంతల స్నికితరెడ్డి, బాలుర విభాగంలో అండర్ 78లో శివకౌశిక్‌లు కాంస్య పతకాలను సాధించారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మాద ఈశ్వర్, కోచ్‌లు అబ్దుల్లా ఫారూకీ, వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

## రోడ్డును కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని దుబ్బాతండా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా ఇండ్లు కట్టుకోవడమే కాకుండా ఇంటి ముందున్న రోడ్డును సైతం కబ్జా చేసి కాంపౌండ్ వాల్ పెట్టుకొన్నారని, పక్కన నివాసం ఉన్న వారిని రోడ్డు గుండా వెళ్లనీయడం లేదని ఆరోపిస్తూ దుబ్బా తండా గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు వ్యవసాయ భూమిలో ఇండ్ల నిర్మాణం చేశారని, అయితే వాటికి సంబంధించి నాలా మార్పిడి గాని, గ్రామ పంచాయతీలో అనుమతులు కాని పొందలేదని, అలాగే వారు మరోచోట నిర్మించిన ఇండ్ల వద్ద రోడ్డును కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించారని పేర్కొన్నారు. అంతే గాకుండా వ్యవసాయ భూముల్లో నిర్మించిన ఇండ్ల వద్ద పంట కాల్వలను సైతం కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని, దీనికి స్థానిక సెక్రెటరి సహకరించడం జరిగిందని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే తమపై దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై, అందుకు సహకరించిన గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నేనావత్ సంతోష్, మాజీ వార్డు సభ్యుడు నేనావత్ రమేష్ తదితరులు ఉన్నారు.

## పుట్టమధు హత్య కుట్రపై ఫిర్యాదు చేసిన నాయకులు

**ప్రజాపక్షం/ రామగిరి :** మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధు పై జరిగిన హత్య కుట్ర పై సుమోటోగా కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కమాన్ పూర్ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. చల్లా నారాయణ రెడ్డి 2014 కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా కొనసాగుతున్న శ్రీధర్ బాబు, సోదరుడు శ్రీను బాబుల ఆదేశాల మేరకు పుట్ట మధు పై దాడి చేసేందుకు వెళుతున్న తరుణంలో యాక్సిడెంట్ కావడంతో తనకు జ్ఞానోదయమై విరమించుకున్నామని అప్పటి శ్రీధర్ బాబు అనుచరుడు చల్లా నారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై సుమోటో గా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. పోలీసులకు పిర్యాదు చేసిన వారిలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, ఎ.ఎం.సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు బొల్లపెల్లి శంకర్ గౌడ్, దండే కిషన్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్ లు ఉన్నారు.

## ఫిష్ డెవలప్‌మెంట్ అధికారిగా బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్‌మండల ప్రత్యేకాధికారిగా కామారెడ్డి జిల్లా ఫిష్ డెవలప్‌మెంట్ అధికారి పిల్లి శ్రీపతి సోమవారం భాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శులు సోషల్ ఎకనామిక్ సర్వే ఎలాంటి తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపిడిఒ గంగాధర్, ఎంపిఒ అనితలు అభినందనలు తెలియజేశారు.

## పిట్లం ఎఎంసి డైరెక్టర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ తరపుణ పిట్లం ఎఎంసి డైరెక్టర్‌గా నియమితులైన గంగ ప్రవీణ్‌ను గణేష్ ఉత్సవ కమిటీ తరపుణ శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ముమ్ముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పు విఠల్‌రెడ్డి, శెట్టి ప్రసాద్, కొండ శ్రీనివాస్, బెజుగం రాజు, పద్మ ఆంజనేయులు, కాపర్తి సిద్దులు, మండలి వేణు, దీపక్, బెజుగం రవి పాల్గొన్నారు.

## తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యత



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం మంగేలా గ్రామానికి చెందిన మాడ శంకర్ శంకుతల లకు కుమారుడు దిలీప్ ములుగు జిల్లా లో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. దిలీప్‌కు చిన్నప్పటి నుండి కబడ్డీ ఆటపై మక్కువ ఉండటంతో దిలీప్ జాతీయ స్థాయిలో పోటీల కు కెప్టెన్‌గా ఎంపికైనాడు. హర్యానా రాష్ట్రంలో జరుగబోయే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యంగా బాధ్యతలు వహిస్తున్నాడు. ఇందుకు దిలీప్ తల్లిదండ్రులుగ్రామస్థులు,స్నేహితులు,బంధువులు సంతోషం వ్యక్తం చే శారు.

# ఎఎంసి డైరెక్టర్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/మల్లాపూర్:**మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం కుమారుడు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నేరుగా వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే రాఘవపేట మాజీ సర్పంచ్ పోశెట్టి తండ్రి అదే గ్రామానికి చెందిన బాలయ్యలు కుటుంబ సభ్యులను ఇటీవలే మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బాపురెడ్డి, అంతడుపుల నర్సయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, నారాయణ రెడ్డి ఉన్నారు.

# జన నాయకురాలు పెద్ద కర్మ కార్యక్రమం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**జన హృదయ నేత, మాజీ శాసన సభ్యురాలు స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క, ఇటివల అకాల మరణం చెందగా.... ఈ మేరకు పట్టణంలో వెల్లుల రోడ్ వి.ఆర్.ఎం. గార్డెన్ లో బుధవారం జరుపబడే పెద్దకర్మకు నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు, అభిమానులు, కార్యక్తలు, పార్టీ నాయకులు విశేషంగా స్పందించి పెద్ద మనసుతో ఇట్టి కార్యక్రమానికి హాజరై వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనమాన్లు యాదవ్, సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు... కోరుట్ల నియోజకవర్గ ప్రాంతంలో ప్రజలకు పెద్ద దిక్కుగా ఉన్న మాజీ శాసనసభ్యులు స్వర్గీయలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్క, దంపతులిరువురు స్వల్ప కాలంలోనే ఒకరి తర్వాత ఒకరు మృతి చెందడం తీరని విషాదమని, ఏర్పాటు చేసిన పెద్దకర్మ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ ప్రజలు విజయివంతగా చెయ్యాలని వారు కోరారు.

# యువకుడికి సన్మానం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన యువకుడు మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు ఆ యువకున్ని సన్మానించారు. గ్రామానికి చెందిన కేస్త సత్యనారాయణ దంపతుల కుమారుడు కేస్త శివ కుమార్ డోంగ్లి మండల వ్యవసాయ అధికారిగా (ఏవో) ప్రభుత్వ ఉద్యోగంను సాధించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ మాట్లాడుతూ.. తమ గ్రామం నుంచి శివ కుమార్ ప్రభుత్వ ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగరిత్యా ఇంకా ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోసైటీ మాజీ చైర్మన్ చిక్కెల లక్ష్మణ్, రాజాగౌడ్, విజయ్ గౌడ్, ఒడ్డెన్న, రాధా కిషన్ గౌడ్, విజయ్ కుమార్, చిలుక నారాయణ, సోసైటీ డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో పాటల పోటీలు

## పోటీలలో పాల్గొన్న వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తేజాన్ని ఇస్తాయని న్యాయ నిర్ణేతలు అన్నారు. సోమవారం 57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయంలో పాటల పోటీలను గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, కార్యదర్శి బుగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల, కళాశాలల నుండి విద్యార్థులు పాటల పోటీలలో 50 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన గీతాలు అలరించాయి. ఈ పాటల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రాజేంద్రప్రసాద్, వి.అపర్ణ, పి.యశోధ, కె.వీణా, జి.మధుసూద, కర్క రమేష్‌లు వ్యవహరించారు. కాగా విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలకు పాటస్థాయిని శృతి, లయలను క్షుణ్ణంగా పరిశీలించి పాటపై మెలకువలను పాటపై వివరించారు. చక్కగా పాడిన వారిని ఎంచుకుని వారికి సీనియర్ కళాశాల విభాగంలో జూనియర్ పాఠశాల స్థాయి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఈనెల 20న న్యూఅంబేద్కర్ భవన్‌లో అందజేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తారకం, సిబ్బంది పాల్గొన్నారు.

# గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడికి న్యాయం చేయాలి

## కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం ఒసిపి 1 సిహెచ్ పిలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ రామిండ్ల రమేష్ అనే కాంటాక్ట్ కార్మికునికి న్యాయం చేయాలని అలాగే ఈ సంఘటన కు కారకులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐఎన్ టియుసి సింగరేణి కోల్ మైండ్స్ కాంట్రాక్టు వర్కర్ యూనియన్ ఆర్జీ3 ఇన్చార్జి ఉడత శంకర్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ కిరణ్ రెడ్డి, బ్రాంచి సెక్రటరీ మల్లోరి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని వారు పరిశీలించారు. ఒక టన్ను విలువచేసే ఒక బాక్స్‌ని సింగరేణి క్రేన్ సహాయంతో చేసే పనిని కాంట్రాక్ట్ కార్మికులచే చేయాలని అధికారులు ఆపని కాడికి పంపడం జరిగిందని అక్కడ ఉన్నటువంటి కార్మికులు చెప్పడం జరిగిందని, దీనిపై డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు వివరణ అడగగా ప్రైవేట్ కార్మికులతో ఒక సింగరేణి సూపర్వైజర్ ఉండాలి కదా అని అడగగ కాంట్రాక్ట్ వర్కర్స్ నేను ఏ పని చెప్పిన చేయాలి ఏ టైం కి రామ్మన్న రావాలి ఒసిపి 1లో నేను చెప్పింది వేదం అని మాదిరిగా దురుసుగా ప్రవర్తించి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుడు రమేష్ కు కాలు విరవడం జరిగిందని ఇందుకు బాధ్యులైన డిజిఎం కాశీ విశ్వేశ్వర్ రావుని సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసరావు పైన తగిన చర్యలు తీసుకోవాలని అలాగే గాయపడ్డ కార్మికుడు రెండు సంవత్సరాల వరకు కూడా పనిచేయలేని పరిస్థితిలో ఉన్న రామిల్ల రమేష్ అనే కాంటాక్ట్ కార్మికుని కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేయాలని ఐఎన్టి యుసి సింగరేణి కోల్ మైండ్స్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ డిమాండ్ చేయడం జరిగింది.

# రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.127.65 కోట్లు మంజూరు



**ప్రజా పక్షం /వేములవాడ :** వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.127.65 కోట్లు సోమవారం మంజూరు చేసింది. ఈ నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనుంది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు రూ.76 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వేములవాడ ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు ఉన్న రోడ్లును వెడల్పు చేసేందు రూ.47.85 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరలో చేపడుతారు. మూలవాగులో ఉన్న బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు పైప్లైన్ నూతన డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.8 కోట్ల పనులకు పరిపాలక ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయానికి అభివృద్ధి సంక్షేమం కోసం 127 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల వేములవాడ పట్టణవాసులు రాజన్న భక్తులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నలుగురు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నలుగురు నిందితులకు 5 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, పదివేలు జరిమానా విధిస్తూ గౌరవ ఫస్ట్ అడిషినల్ , సెషన్స్ కోర్ట్ జడ్జి తీర్పు వెలువడించారు. 2020 సంవత్సరం నవంబర్ నెల 10వ తేదీన స్థానిక కరీంనగర్ జ్యోతినగర్‌లో గల శివ థియేటర్ సమీపంలో జరిపిన వాహన తనిఖీలో 05 వ్యక్తులు అనుమానాస్పదంగా పట్టుబడగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి ఐదు కిలోల పొడి గంజాయిని పట్టుకున్నామని, వారిపై కేసు నమోదు చేసి కోరటులో హాజరు పరిచామని ట్రయల్స్ అనంతరం ఐదుగురు నిందితుల్లో ఏ3గా ఉన్న జాడి అజయ్ ఇటీవల చనిపోగా మిగిలిన నలుగురు నిందితులకు సంగారెడ్డి జిల్లా వటెపల్లి మండలం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రమేష్ (25) పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రామారావు పల్లి గ్రామానికి చెందిన అన్నం కృష్ణ, కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన దుర్గం శ్రీధర్, కరీంనగర్ జిల్లా కొత్తపల్లి , ప్రస్తుతం గాంధీరోడ్‌కు చెందిన మాడిశెట్టి రాజ్‌కుమార్‌లకు గౌరవ ఫస్ట్ అడిషినల్ సెషన్స్ కోర్టు జడ్జి సోమవారం 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధించారని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు.

# ఎడపల్లి విద్యుత్ శాఖ నూతనఎఇగా కిషోర్ రెడ్డి



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల విద్యుత్ శాఖ ఏఈగా కిషోర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎడపల్లి ఏఈగా పని చేసిన ప్రసాద్ రెడ్డి బదిలీపై వెళ్లగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఎడపల్లి ఏఈ గా కిషోర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు, ఎడపల్లి మండల నాయకులతో పాటు పలువురు నూతన ఏఈకి సన్మానించి అభినందించారు. నిజామాబాద్‌లో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కిషోర్ రెడ్డికి ప్రమోషన్ రావడంతో ఆయనకు ఎడపల్లి మండలాన్ని కేటాయించారు. ఈ క్రమంలో సోమవారం బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు.

# రెండు ఉద్యోగాలు సాధించిన సింధు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**,కృషి ఉంటే ఏదైన సాధ్యమేనని మండల కేంద్రానికి చెందిన పొన్నం సింధు నిరూపణ చేశారు.నెలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం చాల గర్వకారణమని తల్లిదండ్రులు పొన్నం ఎల్లయ్యపద్మ గర్వించారు.కూతురు ఉద్యోగాలు సాధించినందుకు మండల పీఏసీఎస్ అద్యక్షులు గుండారపు కృష్ణరెడ్డి ఆమెను అభినందించారు.గ్రామస్థుల ప్రశంశలను అందుకున్నారు.

# పరీక్షకు 281 మంది మాత్రమే హాజరు

**ప్రజాపక్షం/రామగిరి:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా సోమవారం ముగిసింది. మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా జరిగిన పరీక్షల్లో 36% మంది అభ్యర్థులు మాత్రమే హాజరైనారు. సోమవారం జరిగిన పరీక్షకు 768 మంది గాను 281 మంది మాత్రమే హాజరు కాగా 487 మంది గైర్హాజర్ అయినట్లు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. నిర్ణీత సమయానికి రాకపోవడంతో ఒక అభ్యర్థిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. మంథని సీఐ బి.రాజు ఆధ్వర్యంలో రామగిరి ఎస్సై చంద్రకుమార్, ముత్తారం ఎస్ఐ నరేష్ సిబ్బంది బందోబస్తు నడుమ పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీను బాబు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన శెట్టి అనూషాఅశోక్ కుమార్ వివాహ వేడుకలకు మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుదిల్ల శీను బాబు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి చంద్రమౌళి గౌడ్,కొల విజయ్ గౌడ్, ఆకోజు అశోక్‌చారి,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని రాంపూర్ గ్రామంలో సోమవారం ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. పశు ఘన అభివృద్ధి సంస్థ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఘన అభివృద్ధి సంస్థ కార్యనినర్వహణ అధికారి డాక్టర్ మజీద్ హైమద్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 48 గర్భకోశ వ్యాదులు, 3 కృత్రిమ గర్భాధారణ, 7 సాధారణ చికిత్సలు, 7 నట్టల నివారణ 23 మొత్తం 81 పశువులకుఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో చలికాలంలో పశువులకు వచ్చే వ్యాదులు, అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర వివరాలు రైతులకు తెలియజేశారు. అందుబాటులో ఉన్న గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భాధారణ చేయించినట్లయితే మంచి మేలు దూడలు పుడతాయని, పశువులు అధిక పాలు ఇస్తాయని పశుఘన అభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ మజీద్ రైతులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్, సూపర్‌వైజర్ తిరుపతి, గోపాలమిత్రలు సంగమేశ్వర్, అంజనికుమార్, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటాం



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియూడబ్ల్యూజె, ఐజెయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు వడ్లూరి సురేష్ కుటుంబానికి సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాలనీ లోని ఆయన నివాసంలో రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , టియూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఐజెయు నాయకులు నగునూరి శేఖర్ సహకారంతో మీడియా అకాడమీ ద్వారా వచ్చే అన్ని బెనిఫిట్స్ ఆయన కుటుంబ సభ్యులకు అందే విధంగా చూస్తామన్నారు. ఎల్లప్పుడూ టియూడబ్ల్యూజె సంఘం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టియూడబ్ల్యూజె జిల్లా కోశాధికారి అడపా సతీష్, సంఘ సభ్యులు హరికృష్ణ, తారు, శ్రీనివాస్, సురేష్ చారి, వారణాసి శ్రీనివాస్, రాధాకృష్ణ చారి, ఎంఆర్‌పిఎస్ నాయకుడు వడ్లూరి కృష్ణ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష



ప్రజాపక్షం/ఆసిఫాబాద్: జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహించిన గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్3 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తి అయినందున ఓ.ఎం.ఆర్. జవాబు పత్రాలను బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, పరిశీలకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు కోసం రెండు అసెంబ్లీల పరిధిలో 50 గ్రామాల్లో పర్యటన..



ప్రజాపక్షం/బైంసా: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు తన వంతుగా అహర్నిశలు శ్రమించారు.ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్,సరిహద్దు నియోజకవర్గలైనా భోకర్,నయాగవ్ అసెంబ్లీ పరిధిలో ఐదు రోజుల పాటు ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు 50 గ్రామాల్లో పర్యటించారు.తన మాతృ భాష మరాఠీ కావడంతో తన ప్రసంగాలతో అక్కడి ప్రజలను ఆకట్టుకోగలిగారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంలో వాటిని ప్రచార అస్త్రాలుగా మలిచి ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు.అక్కడి ప్రాంత వాసులతో ఎమ్మెల్యే కి సత్సంబంధాలు ఉండడం బిజెపి కి కలిసి వచ్చింది.అదే విధంగా సరిహద్దు గ్రామల ప్రజల తో నాయకులతో ఎప్పటికప్పుడు ఫోన్ లో సంప్రదిస్తూ సరిస్థితి పై ఆరా తీశారు.రెండు నియోజకవర్గల్లో ఎమ్మెల్యే పర్యటించిన గ్రామాల్లో అధిక మెజారిటీ సాధించడమే ధ్యేయంగా పటేల్ ముందుకు సాగుతున్నారు.రెండు నియోజకవర్గాలను బిజెపి అదిష్టానం అదేశానుసారం ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ ని హాడలెత్తించారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,మహారాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించడం లో అయన సఫలికృతులయ్యారు.పటేల్ మహారాష్ట్ర లో ఎన్నికల ప్రచారం లో ముమ్మరంగా పాల్గొన్నాడం ముధోల్ నియోజకవర్గంలో చర్చనీయంశమైంది.ఈ నెల 20న సరిహద్దు నియోజకవర్గాలో పోలింగ్ ప్రక్రియ ఉండడంతో రాజాకీయాల్లో గెలుపు ఓటముల చర్చ ఆగుపడుతుంది.

## జాతీయ స్థాయిలో జిల్లా కూచిపూడి కళాకారుల ప్రతిభ




ప్రజాపక్షం/మంచిర్యాలప్రతినిధి: భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలన్నీ దేవుళ్లను ఆరాధిస్తూ కొనసాగుతాయి. అందుకే ఆయా అంశాలకు కళాకారులు పలికించే భావాల్లో ఆ భగవంతున్ని సాక్షాత్కరిస్తాడని వక్తలన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫోరం ప్రైడ్ ఇండియా కల్చర్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని ఎంవిఎస్ ఫంక్షన్ హాల్ లో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని రెండు రోజులు పాటు నిర్వహించిన నేషనల్ లెవెల్ ఆర్ట్స్ అండ్ కల్చర్ అవార్డు ఫెస్ట్ నృత్య సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు చక్కటి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వేదాంతం రాజేశం మాస్టర్ కూచిపూడి లెజెండరీ హాజరయ్యారు. ఈ నాట్యోత్సవంలో సోమవారం తెలంగాణలోని మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు, నేషనల్ లెవెల్ డా ఎపిజె అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత, నాట్య విభూషణి అన్నం కల్పన శిష్య బృందం శ్రీకరి, వినుజ, ఓజస్వి, శివాళిక, అభిజ్ఞ శ్రీ, హిరణ్య, సాధిక, అలోఖి, జ్ఞాపిక ప్రవస్తి, ఆరాధ్య, గీతిక, కూచిపూడి నాట్య ప్రదర్శనలు చేశారు. వారి ప్రతిభను గుర్తించి అవార్డుతో పాటు సర్టిఫికెట్ మెడలు, బ్యాడ్జీలు ప్రధానం చేశారు. మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లో నృత్య ప్రదర్శన చేసి అవార్డులు అందుకున్నందుకు జిల్లా వాసులు పలువురు ప్రశంసించి అభినందనలు తెలియజేశారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు బీమా సౌకర్యం



ప్రజాపక్షం/మందమర్రి : కాంట్రాక్టు కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, కాంట్రాక్టు కార్మికులకు బీమా సౌకర్యానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని ఎస్‌ఒటు జిఎం విజయ ప్రసాద్ తెలిపారు. సోమవారం మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీరో అకౌంట్ తీసుకున్న ప్రతి కాంట్రాక్టు కార్మికుడు విధుల్లో గాని, బయట గాని మరణిస్తే కుటుంబానికి రూ. 20 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని, ప్రతి కాంట్రాక్టు కార్మికుడు డెబిట్ కార్డును ఆరు మాసాలకు ఒక్కసారైనా స్వైపింగ్ చేస్తే అదనంగా రూ. 10 లక్షల బీమా వర్తింపు ఉంటుందని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుని కుటుంబంలోని పిల్లలు చదువుకునే వారైతే నాలుగు లక్షల ఋణ సదుపాయం ఉందని, సంస్థలో పని చేస్తున్న అన్ని విభాగాల కార్మికులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ ఫోటో తో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఖాతా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, శాంతిఖని ఏజెంట్ ఖదీర్ పాష, సివిల్ ఎస్ఇ రాము, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్, అధికారులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి.. ముగ్గురి పట్టివేత



ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ : పేకాట, జూదం, బెట్టింగ్ లాంటి ప్రభుత్వ నిషేదిత కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కొమురయ్య తెలిపారు. సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్‌పేట మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు మండల కేంద్రంలోని బెస్తవాడలో పోలీసులు దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న చెమ్మకరి తొగయ్య, ఎండి మసూద్, డబ్బుల వెంకటేశ్‌లు పట్టుబడ్డారని, పట్టుబడిన నింధితుల వద్ద నుండి రూ. 21,400 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీన చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నలుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారని, పరారీలో ఉన్న సముద్రాల రాజన్న, మూలమటం విశ్వేశ్వర్, మెరుగు రమేష్, నరేందర్ గౌడ్ లపై కూడ కేసులు అయ్యాయని, వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్‌నగర్ మండలం చింతగూడకు చెందిన ఇగురపు ధనరాజ్ గత కొన్ని రోజుల క్రితం తన సెల్ ఫోన్‌ను కాగజ్‌నగర్ లో పోగొట్టుకోవడం జరిగింది. అనంతరం సిఇఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి స్థానిక కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సిఐ మొబైల్ ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వార గుర్తించి సోమవారం అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సిఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ పోయినా లేదా దొంగలించినబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకుంటే మొబైల్ ను త్వరితగతిన కనుగొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ ధీకొండ రమేష్ ఉన్నారు.

## మల్యాల గ్రామస్తులకు పునరావాస ఏర్పాటుకు కృషి

ప్రజాపక్షం/జన్నారం : మల్యాల గ్రామస్తులకు పునరావాస ఏర్పాటుకు కృషి చేస్తామని డిఎఫ్ఒ ఆకాష్ సింగ్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మల్యాల గ్రామంలో అటవీ శాఖ అధికారి ఆకాష్ సింగ్ పర్యటించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు పునరావాస కాలనీలో చేసే ఏర్పాట్లు తదితర అంశాల పై అవగాహన కల్పించారు. అడవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అటవీ జంతువుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎఫ్ఆర్ఒ సుష్మారావు, ఆర్ఐ భానుచందర్, ఎంపిఒ జలంధర్, ఫారెస్ట్ అధికారులు హనుమంతరావు, రహీముద్దీన్, హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ అధికారి వెంకట్, టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ రూరల్, ఈస్‌గాం ఎస్ఐల బదిలీ

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : జిల్లాలోని పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ కాలేశ్వరం జోన్ 1 ఇన్స్‌పెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ అధికారి కె. చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేయగా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ డి. మహేందర్‌లు బదిలీ అయ్యారు. ఈస్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్ ఎస్‌పి కార్యాలయానికి బదిలీ కాగా, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ మహేందర్ ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌కి బదిలీ కాగా, ఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌బిలో విధులు నిర్వహిస్తున్న సందీప్ కుమార్‌ను కాగజ్ నగర్ రూరల్ పోలీస్టేషన్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## జైనూర్‌లో పత్తి కొనుగోలు ప్రారంభం

ప్రజాపక్షం/జైనూర్: రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్ అన్నారు. కొమురం భీం ఆసాఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల సర్రాన్ జిన్నింగ్ మిల్లులో సోమవారం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటి, జైనూర్ మార్కెట్ కమిటీ పాలక సభ్యులు, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికి మద్దతు ధర ప్రభుత్వం క్వింటాల్ కు రూ.7520లు చెల్లించడం జరుగుతుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లాభాలు పొందాలని అన్నారు. అనంతరం సిసిఐ సిపిఒ నరేష్, జిన్నింగ్ నిర్వాకులు అబ్దుల్లా మాట్లాడుతూ రైతులు పత్తిని ఎండబెట్టి తీసుకురావాలని, పత్తిలో 12 శాతం వరకు తేమ ఉంటే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలక సభ్యులు పంద్రశేక్, రాజకుమార్, లింగు, రాధాబాయి, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మాజీ కోఆప్షన్ ఫేరోజ్ ఖాన్, మాజీ డైరెక్టర్ కనక గంగారాం, మార్కెట్ కమిటీ ఉద్యోగులు మధు, చందర్ సింగ్ బాబ్లు, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

# ఇరువైపులా పెరిగిన చెట్ల పొదలు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలో దిలావర్ పూర్ గ్రామ సమీపంలో మూలమలుపుల వద్ద తరుచు రోడ్డుప్రమాదలు రోడ్డులకు ఇరువైపులా చెట్ల పోదలతో ప్రమాదలకు నిలయంగా మారాయి.ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు కనిపించని పరిస్థితి నెలకొంది,దీంతో అనేక మంది ప్రయాణికులకు ఈ రహదారిలో ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ రహదారి లో ప్రయాణించే ఆయా గ్రామాల ప్రజలు ఎంత మోరపెట్టుకున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడంతో అ రహదారులపై రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురువాతున్నారు.దాదాపు కొన్ని రోజుల నుండి ఈ రహదారులను పట్టించుకున్న నాధుడే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా మూలమలుపుల వద్ద ముసుకపోయినా రోడ్లతో ఎదురుగా వచ్చే వాహనలే కనిపించడం లేదు,ఫలితంగా ప్రమాదలు చోటు చేసుకుంటుండటంతో ప్రాణ నష్టం సంభవిస్తుంది.రాత్రి పూట ప్రయాణం అంటేనే భయానకంగా ఉంటుందని వాహనాదరులు చెప్పుతున్నారు.ఇప్పటికైనా రహదారుల శాఖ అధికారులు నిత్యం రోడ్లపై తిరుగుతునే ఉంటారు.కానీ ఇలాంటి దట్టమైన మొక్కలు తొలగించడంతో నిర్లక్ష్యం వహిస్తున్నాట్టు ప్రజలు వాపోతులన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇబ్బందులను తొలగిస్తారని ఆశభావం వ్యక్తం చేస్తున్నా అ దారి గుండా ప్రయాణించే పలు గ్రామల వాహన చోదకులు,ప్రజలు.



## యువత రాజకీయాల్లో ముందుండాలి

**ప్రజాపక్షం/ముధోల్:**యువత రాజకీయాల్లో ముందుండాలని బిఆర్ఎస్ యువ నాయకుడు గణపతి రాథోడ్ సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తన స్వగ్రామం మండలంలోని విట్లోలి తండా గ్రామం నుండి సర్పంచ్ బరిలో ఉండనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్నానని పేర్కొన్నారు.అనునిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసానని రాబోయే రోజుల్లో సైతం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంతో సేవలందిస్తానని వెల్లడించారు.ప్రజలు తనను రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదిచినట్లయితేఅన్ని విధాలుగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పాత పెన్షన్ సాధనకు ఏకమవుదాం..

**ప్రజాపక్షం/తానూర్:** పి.యస్,విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం సాధించడానికి అందరం ఏకమవుదామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.పి.యస్ కృష్ణారావు పిలుపునిచ్చారు.పాత పెన్షన్ సాధనకై తన 20 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని త్యాగం చేసి ఆదిలాబాద్,కరీంనగర్,మెదక్,నిజామాబాద్,శాసనమండలి బరిలో నిలువబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు.సి.పి.యస్ విధానాన్ని రద్దు చేయాలని గత పది సంవత్సరాలుగా పోరాడుతున్నామని అన్నారు.గ్రాట్యూటీ కుటుంబ పెన్షన్ సాధించామని,సర్వీస్ పెన్షన్ ను కూడా సాధించు కుందామని అన్నారు.ఇందుకు అందరూ తనకు మొది ప్రాధాన్యత ఓటు వేసి గెలింపించాలని కోరారు.మండలంలోని బోసి గ్రామంలోని ఉన్నత పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పాత పెన్షన్ విధానం లో ఉన్న ఉపాధ్యాయులు,అధ్యాపకులు తనను ఆశీర్వదించాలని వేడుకుంటున్నానని అన్నారు.ఆదర్శ పాఠశాలల సిబ్బందికి 010,ద్వారా వేతనాలు ఇవ్వాలని కుటుంబ పెన్షన్ ను వర్తింప చేయాలని,కె.జి.బి.వి ఉపాధ్యాయునిలకు మినిమం టైం స్కేల్,మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కుంగ్ ఫు, కరాటేలో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/తాండూర్ :** ఈ నెల 17వ తేదీన కాగజ్ నగర్ లో డ్రాగన్ కుంగ్ ఫు ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్ ఫు, కరాటే చాంపియన్ పోటీల్లో మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని బోయపల్లి స్టార్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి పతకాలు సాధించడం జరిగింది. ఈ పోటీల్లో భాగంగా కటా విభాగంలో మేకల అజయ్ గోల్డ్ మెడల్, తుంగడ సాయి విష్ణు సిల్వర్ మెడల్ సాధించగా, స్పరింగ్ సీనియర్ బ్లాక్ బెల్ట్ ఏ గ్రూప్ విభాగంలో బోగరాపు కుమార్, బి గ్రూప్ విభాగంలో ఎలిగేటి సురేష్‌లు గోల్డ్ మెడల్స్‌తో పాటు గ్రాండ్ చాంపియన్ షిప్ కూడా కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను స్టార్ కరాటే సీనియర్ మాస్టర్ ప్రసాద్, శేఖర్, మాస్టర్ విష్ణు వర్ధన్, గ్రామస్తులు అభినందించారు.

## కుక్కల దాడిలో గొర్రెల మృతి..

**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రానికి చెందిన రైతు వరగంటి ప్రకాష్ కు చెందిన రెండు గొర్రెలు సోమవారం కుక్కల దాడిలో మృతి చెందాయి.సుమారు 15 నుండి 20 కుక్కలు మూకుమ్మడిగా గొర్రెలపై దాడి చేసి గొర్రెలను ముక్కలు ముక్కలుగా చేశాయి.మృతి చెందిన గొర్రెలు సుమారు 20 వేల రూపాయలనని రైతు ఆవేదన చెందుతున్నాడు.గొర్రెలు మృతి చెందిన విషయం స్థానిక పశువైద్య సిబ్బందికి,గ్రామ పంచాయతికి తెలియజేయడం అధికారులను కోరారు.అయితే గత ఎన్నో రోజులుగా గ్రామంలో కుక్కల బెడద చాలా పెరిగిపోయింది.గతంలో చిన్న పిల్లలపై దాడి చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి.రాత్రి పూట రోడ్డుపై తిరగాలంటే కుక్కల పట్ల భయంతో భిక్కు భిక్కు మంటున్నారు.అధికారులు కుక్కల బెడదపై చర్యలు తీసుకోకపోతే ఇప్పుడు పోయిన జంతువుల స్థానంలో మనుషులే ఉండడం తరువాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కల బెడదలను నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## కుటుంబ సభ్యులకు పరామర్శ..

**ప్రజాపక్షం/జన్నారం :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని టిజిపల్లి గ్రామానికి చెందిన మాధంశెట్టి అశోక్ ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కోడి సృజన్ వారి ఇంటికెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ నెల 23న నిర్వహించే ఖర్మ కార్యక్రమానికి తమ వంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యువ నాయకులు పంచేర్పుల మహేష్, కొట్టే హరికృష్ణ, పెట్టెం మధుకర్, తదితరులు ఉన్నారు.

## సివిల్ సర్వీసెస్‌పై అవగాహన



**ప్రజాపక్షం/జన్నారం:** విద్యార్థులు దేశ సేవ, క్రమ శిక్షణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉన్నత చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పండితుడు, విద్యావేత్త నారోజు శంకర చారి అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్, స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్ లలో ఆరవ నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సివిల్ సర్వీస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పండితుడు విద్యావేత్త నారోజు శంకర చారి హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీస్‌లో రాణించడానికి కావలసిన విలువైన సమాచారాన్ని, సివిల్ సర్వీసెస్ ప్రాముఖ్యతను, ప్రణాళికబద్ధంగా ముందుకు సాగే విధానాన్ని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు దేశ సేవ, క్రమశిక్షణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, చదువుతోనే జ్ఞానం సాధ్యం అవుతుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ప్రేరణ, విశ్వాసం పెంపొందించడం, సివిల్ సర్వీస్ పై అవగాహన కల్పించడం కోసం ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపల్ షిరీన్ ఖాన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిలను ఆదుకోవాలి ..

**ప్రజాపక్షం/సోన్ :** గ్రామీణ వైద్యుల సంఘ సమావేశం సోమవారం జాఫ్రపూర్ గ్రామములో గల గ్రామీణ వైద్యుల సంఘ భవనం నందు నిర్వహించారు.గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డులను అందించాలని,గ్రామీణంలో వైద్య సేవలు అందించి వైద్యులను ప్రభుత్వం గుర్తించి విధంగా ఉద్యోగా

## ఎస్‌బిఐ బ్యాంకులో చోరీకి యత్నం

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** ఎస్‌బిఐ బ్యాంకులో చోరికి దుండగులు యత్నించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకులో ఆదివారం రాత్రి కొంత మంది దుండగులు చోరి చేయడానికి కిటికీల గ్రిల్స్‌ని తోలగించినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం బ్యాంకు తెరవడానికి వచ్చిన సమయంలో బ్యాంకు కిటికీల గ్రిల్స్ తొలగించినట్లు గుర్తించడం జరిగిందని, వెంటనే విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి వచ్చిన పోలీస్ అధికారులు సిసి టివి ఫుటేజ్ పరిశీలించగా దుండగులు దుప్పట్లు కప్పుకొని బ్యాంకులోకి ప్రవేశించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. నిందితులను సిపి ఫుటేజ్ ఆధారంగా గుర్తించి త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ కమలాకర్ తెలిపారు.

## పాఠశాల ఆరోగ్యవిద్య అవగాహన కార్యక్రమాలు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** జాతీయ ఆరోగ్య మిషన్, ఆయుష్మాన్ భారత్లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మండల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆర్‌బిఎస్‌కె వైద్యులు, ఫార్మాసిస్టులకు ఈ నెల 19, 20 తేదీలలో 2 రోజుల పాటు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో పాఠశాల ఆరోగ్యవిద్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా హరీష్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి మండలానికి చెందిన మండల విద్యాధికారి, ముగ్గురు ఉపాధ్యాయులు, ప్రతి మండలం నుండి వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆర్‌బిఎస్‌కె వైద్యులు, ఫార్మాసిస్టులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

## ఈస్‌గాం శివాలయంలో రుద్రాభిషేకం

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో కార్తీక మాసోత్సవంలో భాగంగా సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో లోక కళ్యాణార్థం సమస్త లోకా సుఖినోభవంతు అనే సంకల్పంతో వేద పండితులు నరహరి శర్మ, అర్చకులు సంతోష్ శర్మలు శ్రీ శివ మల్లన్న స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా దంపతులు, వేద పండితులు ముద్దునరహరి శర్మ, అర్చకులు సంతోష్ శర్మ దంపతులు, దేవాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ రాజేశ్వర్, చెలిమల ప్రశాంత్ దంపతులు, భక్తులు పాల్గొన్ని స్వామి వారికి అభిషేకం

## అండర్ 19 పోటీల్లో సత్తా చాటిన మంచిర్యాల జిల్లా విద్యార్థులు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రాష్ట్ర స్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 17, 18 తేదీలలో సంగారెడ్డిలోని సదాశిశ్‌పేటలో జరిగిన పోటీలలో మంచిర్యాల జిల్లా విద్యార్థులు సత్తా చాటారని శిక్షకుడు మండ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాకు చెందిన కార్ల శ్రీజ అండర్ 40 కిలోల విభాగంలో బంగారు పథకం సాధించగా, అండర్ 63 కిలోల విభాగంలో అస్మిత, 73 కిలోల విభాగంలో జగదీష్ కాంస్య పథకాలను సాధించారని తెలిపారు. వీరిని జిల్లా ఎస్జీఎఫ్ అండర్ 19 సెక్రటరి బి.బాపూరావు, డిఐఇఓ అంజయ్య, జిల్లా తైక్వాండో సెక్రటరి వెంకటస్వామి, అధ్యక్షుడు బుచ్చి రామారావు తదితరులు అభినందించారు.

# విలీన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, అభివృద్ధికి తోడ్పాడాలి

✻ సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** సిరిసిల్ల మున్సిపల్ లో విలీనం అయిన ఏడు గ్రామాలను గ్రామపంచాయతిలుగా ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడి ఉపాధి హామీ కార్మికులు గ్రామపంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం పరిష్కార దిశగా ఆలోచించి సమస్యను పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కేంద్రం లోని సుభాష్ నగర్ సిపిఐ కార్మిక భవనంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. విలీన గ్రామాల ఉపాధి హామీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, ఇంటి పన్నులు పెరిగిపోయాయని ఇంటి నిర్మాణ అనుమతులు సులభంగా రావట్లేదని, విలీన గ్రామాల ప్రజల్లో గ్రామాల అభివృద్ధి పరిశుభ్రత పనులు వెనుకబడిపోయాయని అవేదన వ్యక్తం చేశారు. అప్పటి ప్రభుత్వం ఏడు గ్రామాలు సర్దాపూర్, పెద్దూరు, ముష్టిపల్లి, చిన్న బోనాల, పెద్ద బోనాల, చంద్రంపేట, రగుడులను కలిపి ఏడు గ్రామాలను సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనం చేయడం జరిగిందన్నారు. వాటిని గత ఎన్నికల సందర్భంగా ఈ విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించాలని, కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కేకే మహేందర్ రెడ్డికి సిపిఐ విన్నవించుకుంటే మున్సిపల్ విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి నా వంతు కృషి చేస్తానని కేకే మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారని, ఈ నెల 20వ తేదినా మొట్టమొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు సియం రేవంత్ రెడ్డి వస్తున్నందున ఆయన దృష్టికి తీసుకుపోయి ఈ గ్రామాల అభివృద్ధికి గ్రామపంచాయితీలుగా ఏర్పాటు చేయడానికి పూనుకోవాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని భావిస్తున్నామన్నారు. గత సంవత్సర కాలం నుండి విలీన గ్రామ ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి నిరసన ఆందోళన దర్నా కార్యక్రమాలను చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు, అజ్జ వేణు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/గొల్లపల్లి:**ఎమ్మార్పిఎస్ మండల నిర్మాణ కమిటీ ఇంచార్జి ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ మల్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షునిగా చెవులమద్ది రమేష్, మండల ఉపాధ్యక్షులు మేక స్వామి, ప్రధాన కార్యదర్శి చిత్ర లచ్చయ్య, కార్యదర్శిగా తుర్పాటి అంజి, కోశాధికారిగా మరంపల్లి మల్లయ్య, ప్రచార కార్యదర్శిగా కొలకాని తిరుపతి సంయుక్త కార్యదర్శి బెక్కం గంగారాం కార్యవర్గ సభ్యులు రెడ్డపాక లింగయ్య, అద్దూరి హనుమండ్లు నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెవులమద్ది హనుమండ్లు, ఎమ్మార్పిఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి చిర్ర లక్ష్మణ్, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఒరగంటి జాను, చెవులమద్ది సంతోష్, జెరిపోతుల నరేష్, నవీన్, వేణు, అనిల్, స్వామి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా గుంత..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని రాగట్లపల్లి ఎల్లారెడ్డిపేట మధ్యగల ప్రధాన రహదారి మధ్యలో గుంత ప్రమాదకరంగా మారింది.రోడ్డుపై అధికలోడ్‌తో వెలితే మాత్రం అందులో వాహనం ఇరుక్కుపోవడం ఖాయమంటున్నారు. రహదారి పై వెళ్లే వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కల్వర్టుకు గుంత పడటంతో అదికాస్త కుచించుకుపోయిందని అంటున్నారు. ప్రమాదం సంభవించకముందే గ్రహించి రోడ్లురవాణ శాఖ అధికారులు పట్టించుకుని మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.పలు ద్విచక్రవాహనాలు గుంతవద్ద ప్రమాదం పొంచిఉందని అధికారులు పట్టించుకుని మరమ్మత్తు చేయాలని అంటున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 90 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్, ఇన్‌చార్జి డీపీఒ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌లు- అప్పులపాలు

**ప్రజాపక్షం/రామగిరి;** తాము సర్పంచ్ లుగా కొనసాగి అప్పుల పాలయ్యామని తమకు రావలసిన బిల్లులు చెల్లించాలని సిద్దిపల్లె తాజా మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, సెంటికల్ పేట్ తాజా మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.2019లో సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశామని మొదటి 8 నెలలు చెక్ పవర్ లేనందున పనులకు బిల్లులు రాకుండా అప్పుల పాలయ్యామని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం గ్రామాలకు పెట్టు బడి పెట్టామని ఇప్పటివరకు రాక అవస్థల పాలయ్యామని అన్నారు. అలాగే చాలా గ్రామాల్లో ఉపసర్పంచులతో సఖ్యత లేక పెండింగ్ బిల్లులు తీసుకోలేదని వాపోయారు. 2021 కరోనా మహమ్మారి వ్యాధితో కొంత మంది ప్రాణాలు వదలడం జరిగిందన్నారు. కరోనా సమయంలో చనిపోయిన వారి అంత్యక్రియలు కూడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే అధికారుల ఒత్తిడితో పల్లె ప్రగతి, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, ప్రకృతి వనాలు నిర్మించడం జరిగిందని ఇప్పటివరకు చాలా వరకు బిల్లులు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సర్పంచ్ల పదవీకాలం పొడిగింపు చేసి బిల్లులు చెల్లింపు చేస్తారు అని హామీ ఇచ్చి ఇప్పుడు ఎటువంటి బిల్లులు చెల్లింపు చేయలేదని వాపోయారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి వేములవాడ వస్తున్న సం దర్భంగా వినతి పత్రం అందజేయడం జరుగుతుందని వారు తెలిపా రు.

# మిడ్ మానేరు నిర్వాసితులకు 10,686 డబుల్ బెడ్రూం ఇండ్లు

✻ నేత కార్మికులకు పని కల్పించక 20 మంది ఆత్మహత్య

✻ తోట ఆగయ్య, జిందం చక్రపాణి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మిడ్ మానేరులో ఇండ్లు కోల్పోయిన 10,686 మంది నిర్వాసితులకు ఇండ్లు, వ్యవసాయ భూములు ఉపాధి మార్గాలు కోల్పోయిన మీ అందరికి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే కెసిఆర్ ప్రకటించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు అందరికి మంజూరు చేస్తానని ఇచ్చిన మాట మొన్న విడుదల చేసిన జిఒ 4696 ఇందిరమ్మ ఇండ్లుగా ప్రకటిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారని, మిగతా 60శాతం మంది పరిస్థితి ఏందని బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లోవిలేఖరుల సమావేశం నిర్వహించి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణిలు మాట్లాడారు. మీరు అధికారంలోకి వచ్చిన పదినెలల కాలంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పని కల్పించక తినడానికి తిండిలేక 20 మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన వారిని ఆదుకుని జీవన స్థితిగతులను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. మిడ్ మానేరు లోకి నీరు వస్తే సిరిసిల్ల చెంతకు నీరు చేరి గంగపుత్రులకు చేపల పెంపకం చేపట్టి వారి కుటుంబాన్ని పోషించే విధంగా ఫిషరీస్ హబ్‌ను నిర్మించుకున్నట్లయితే ఉపాధి పొందుతారని ఆనాటి ముఖ్యమంత్రి కేసిఆర్ భావించి భూములను కూడా సేకరించి పెట్టారన్నారు. ఎన్నికల ముందు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌లు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకుల గూడూరి ప్రవీణ్,దార్నం లక్ష్మీ నారాయణ, మ్యాన రవి, సబ్బని హరీష్, అగ్గి రాములు, రామ్మోహన్, కుంభాల మల్లారెడిడ, గుండ్లపల్లి పూర్ణచందర్, మాట్ల మధు, కంచర్ల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆందోళన

**ప్రజాపక్షం/ఎడపల్లి;**విద్యుత్ షాక్‌తో బాలుడు మతిన్ మృతి చెందగా గ్రామస్తులు ఆందోళనకు దిగారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతి చెందాడని రోడ్డుపై బైఠాయించారు. గ్రామంలో కరెంట్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని గత వారం రోజులుగా స్థానిక లైన్‌మెన్ కు విన్నవిస్తున్నా చర్యలు తీసుకోలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తమ గ్రామానికి చెందిన పసి బాలుడు బలయ్యాడని ఆరోపించారు. ఈ ఘటనకు కారణమైన ఏఈ, లైన్‌మెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారిని సముదాయించడానికి యత్నించగా విద్యుత్ అధికారులు వచ్చి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. చెట్టుపై నుంచి మృతదేహాన్ని తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.

# డాజలింగ్ డిజైర్ కారును లాంచ్ చేసిన ఎఎంసి ఛైర్ పర్సన్

**ప్రజాపక్షం/బోధన్:**మారుతి సుజుకి ఆల్ ఇండియా నంబర్ వన్ డీలర్ వరుణ్ మోటార్స్ నుంచి రూపొందిన న్యూ డాజిలింగ్ డిజైర్ కారును బోధన్ ఎఎంసి చైర్పర్సన్ అంకు సంధ్య దామోదర్ సోమవారం లాంచ్ చేశారు. అనంతరం కారును కొనుగోలు చేసిన తహసీల్దార్ రజని దంపతులకు ఎఎంసి ఛైర్ పర్సన్ అంకు సంధ్య తాళాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుతి సుజుకి వరుణ మోటార్స్ ప్రవేశ పెట్టిన న్యూ డాజిలింగ్ డిజైర్ కారు కొత్త టెక్నాలజీతో అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం వరుణ్ మోటార్ నిజామాబాద్ ఆర్ఎస్ఎం మాట్లాడుతూ మారుతి సుజుకి వరుణ్ మోటార్స్, బోధన్ బ్రాంచ్‌లో కొత్తగా లాంచ్ అయిన కార్లలో మొదటి రెండు కార్లు బోధన్ కస్టమర్లు కొనుగోలు చేయడం సంతోషంగా ఉందన్నారు. మొదటి కస్టమర్ బోధన్ తహసీల్దార్ రజని కాగా, మరో కస్టమర్ బోధన్ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు బసవేశ్వర రావు కొనుగోలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు ఘన నివాళి



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం:** భారత దేశ ప్రజలు 1962 నవంబర్ 18న దీపావళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్న వేళ చైనీయులు మన దేశంలోకి చొరబడడానికి చేసిన పన్నాగాలను తమ ప్రాణాలను అర్పించి తిప్పి కొట్టిన 114 మంది యాదవ అహీర్ జవాన్లను స్మరించుకుంటూ రేజంగ్లా డే ను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ అమరవీరు జవాన్లకు అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రెబ్బటి రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ దేశ యుద్ధ ఇతిహాసాలలో ప్రముఖంగా ఉండదగ్గ రేజంగ్లా యుద్ధం గురించి చరిత్రలో ఒక్క మాట కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సుమారు 16వేల అడుగుల ఎత్తులో 25 డిగ్రీల శీతల ఉష్ణోగ్రతలో చాతుల్ అనే ప్రాంతంలో సుమారు 5వేల మంది చైనా సైనికులు దేశంలోకి చొరబడడానికి ప్రయత్నించగా వారిని నిలువరించేందుకు మన దేశంలో సరైన ఆయుధ సంపత్తి లేకున్నా ప్రతి సైనికుడు 100 మంది చైనియుల సైన్యాన్ని మట్టుబెట్టాలన్నా దృఢ సంకల్పంతో లాస్ట్ మ్యాన్ లాస్ట్ బుల్లెట్ అనే నినాదంతో పోరాడారని గుర్తు చేశారు. భావి భారత పౌరులకు సైనికులకు దేశం పట్ల ప్రేమ, భక్తి, ఉత్తేజాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెబ్బటి పెద్ద రాజేందర్ యాదవ్, పంతంగి వెంకటేష్ యాదవ్, ముక్కెర గోపాల్ యాదవ్, రెబ్బటి అనోక్ యాదవ్, రమేష్ యాదవ్, రవి యాదవ్, ఆదిత్య యాదవ్, దినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పరిశీలించిన ఎంపిడిఒ



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ను ఎంపీడీవో సురేష్ సోమవారం పరిశీలించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి 75 అంశాల కు సంబంధించిన పూర్తి వివరాలను పొందుపరచాలని సిబ్బందికి ఆ దేశించారు. గ్రామంలో ఏ ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే జ రపాలని ఆయన సూచించారు. ఆయన వెంట అంగన్వాడీ టీచర్లు ర జిత,మధుమతి,వివోబొమ్మిడి శిరీష తో పాటు తదితరులు ఉన్నారు.



## ధర్మపురి నృసింహుడిని దర్శించుకున్న ప్రముఖులు

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామిఆలయంలో రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ రమేష్ దంపతులు, జిల్లా అడిషనల్ జడ్జి నారాయణ సోమవా రం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానం ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతుల్లో మేళతాళాలతో స్వాగతం పలికారు. వారికి దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్అసిస్టెంట్అలువాలశ్రీనివాస్,ఆల యఅర్చకులు,సిబ్బందితదితరులు ఉన్నా రు.

## ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/తానూర్:**ఎల్వి గ్రామంలో గాయక్వాడ్ గణేష్(36) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్ఐ రమేష్ సోమవారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం..మృతుడి స్వగ్రామం ఝరి(బి) వెళ్లి అయి పది సంవత్సరాలు అవుతున్నఅత్తగారిగ్రామం ఎల్విలో ఉండేవాడు.ఆర్థిక ఇబ్బంది,జీవితంపై విరక్తి చెంది,ఇంట్లో ఉరి వేసుకున్నాడు.మృతుని భార్య జమున,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రమేష్,పేర్కొన్నారు.

## టియుటిఎఫ్ కార్యవర్గంలో జిల్లా వాసులకు చోటు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.యు.టి.ఎఫ్) రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన నలుగురికి చోటు లభించింది.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఏ.మురళి మనోహర్ రెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షుడిగా,ఎ.లక్ష్మి ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నోముల శరత్ చందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వీర్బా పాటిల్ ను ఎన్నుకునానరు. విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.వీరి ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోడిశెట్టి రవికాంత్,వహీద్ ఖాన్ కోశాధికారి పోల ధర్మరాజ్,జిల్లా గౌరవ అధ్యక్షుడు ముస్కు పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## సోమన్న భక్తులకు మహాఅన్నదానం

**ప్రజాపక్షం/మల్లాపూర్:**ప్రసిద్ధి చెందిన శ్రీకనక సోమేశ్వర కొండపై ఉన్న స్వామి వారి సోమవారం భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు కొండ కింద మల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేసిన భూషణ్ రావుపేట గ్రామానికి చెందిన ఏనుగు విశ్వనాథ్ రెడ్డి కీర్తన దంపతులు మహాఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న, వైస్ చైర్మన్ తుకారాం, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

# ముగిసిన గ్రూప్-3 పరీక్షలు ..

### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు.నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కాగా,కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8124 మంది అభ్యర్థులకు గాను,4,665 మంది హాజరు కాగా,3,459 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు.సగటున 57.42 శాతం హాజరు నమోదయ్యిందని తెలిపారు.ఈ పరిశీలనలో రీజినల్ కోఆర్డినేటర్ పిజి రెడ్డి,డిపార్ట్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి,పట్టణ తహసిల్దార్ రాజు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికుల 11నెలల బిల్లులు,మూడు నెలల జీతాలు పెండింగ్ లో ఉన్నాయని,వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భూక్యా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,పాఠశాలలో ఉపాధ్యాయులచే వేధింపులకు గురి అవుతున్న కార్మికులను కాపాడాలని,మరి కొన్ని పాఠశాలల్లో రెండు నెలల వేతనాలు వచ్చినా కూడా మండల ఎంఈఓల నిర్లక్ష్యం కారణంగా కార్మికుల ఖాతా లోకి చేరడం లేదని,ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం నెల నెల వేతనం చెల్లించాలని,పాఠశాలల్లో పనిచేసే కార్మికులకు యూనిఫామ్ ఐడెంటి కార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.సమస్యలన్నింటినీ 15 రోజులలో పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె బాట పడతామని.పాఠశాలల్లో వంటలు చేయము ఇతరులతో వంట అనే నినాదంతో సమ్మె చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల లక్ష్మి సాయవ్వ,జిల్లా నాయకులు మనిషా,రజిత,సుల్తానా,లక్ష్మి వహీదా,మల్లేష్,పూర్ణ రాధిక,హసీనా,రూపా,లక్ష్మి నరసవ్వ,కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ భర్త దండు శేఖర్‌పై దాడి

### వంద గజాల స్థలం విషయంలో గొడవ
### ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శేఖర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**నగర మేయర్ దండు నీతూకిరణ్ భర్త దండు శేఖర్‌పై ఆటో డ్రైవర్ షేక్ రసూల్ దాడి చేశారు. ఈ దాడి సోమవారం సాయంత్రం నాగారం లోని 80 క్వార్టర్స్‌లో చోటు చేసుకుంది. 100 గజాలప్లాట్‌పై గొడవ జరగటంతో దాడి చేసినట్లు విశ్వసనీయ సమాచారం .మాట మాట పెరిగి చేతితో చెంపపై కొట్టడంతో కింద పడిపోయిన దండు శేఖర్‌ను డ్రైవర్ కాలుతో తన్నుతూ అనంతరం ఆటోలో నుంచి గొడ్డలి తీసుకవచ్చి తలపై బాదే ప్రయత్నం చేశాడు. అంతలోనే తప్పించుకున్నప్పటికీ విచక్షణారహితంగా చేసిన దాడిలో దండు శేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని హుటాహుటిన నగరం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందేలేదని నార్త్ సీఐ వెల్లడించారు. దాడి చేసిన వ్యక్తి వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో 100 గజాల స్థలం మాకు ఇవ్వగా దండు శేఖర్ అనుచరుడు గోపాల్ స్థలం కబ్జా చేశాడు. ఈ విషయాన్ని దండు శేఖర్ దృష్టికి తీసుకెళ్లి స్థలం ఇప్పించాలని అడగగా రెండు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయటంతో చాలాసార్లు నా బాధను చెప్పుకున్నానని నేను ఆటోడ్రైవర్‌ను అంతా డబ్బులు ఇవ్వలేనని మొరపెట్టుకున్న వినకపోవటంతో ఆవేశంలో దాడి చేసినానని తెలిపారు. నేను గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్‌లో ఉన్నానని కాంగ్రెస్ నాయకులు నాకు న్యాయం చేయాలని కోరారు.

# ప్రజాపాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**రాష్ట్రంలో ప్రజాపాలన యేడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 20న జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే అట్టహాసగా ప్రజాకళా యాత్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్‌ల నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజాపాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సకల్పించటం జరిగిందని, దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ దిలీప్‌కుమార్, మెప్మా పీడీ రాజేందర్, డీపీఆర్ఓ పద్మశ్రీ, ఉపకార్యనిర్వాహఖ సమాచార ఇంజనీర్ ఉమేష్‌చంద్ర, స్రవంతి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, రాజశ్రీ, ముత్తెన్న, బాలరాజు, పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**గ్రామీణ ప్రాంతాల్లో కంటి చూపులో ఇబ్బంది లు ఉన్న వారికి మొబైల్ అంబులెన్స్ ద్వారా కంటి పరీక్షలు కొనసాగుతున్నాయని లయన్స్ క్లబ్ జిల్లా అధికార ప్రతినిధి కరటూరి సూర్య నారాయణ తెలిపారు. సోమవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో మొబైల్ అంబులెన్స్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఈ మొబైల్ అంబులెన్స్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. జాన్కంపేట్ గ్రామంలో 73మందిలో 13మందికి కంటి ఆపరేషన్లను నిర్ధారించినట్లు తెలిపారు. వీరికి బోధన్ కంటి ఆస్పత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు గంగారెడ్డి, కదం ప్రకాష్ రావు, శంకర్, నాయకులు విజయ్ గౌడ్ పాల్గొన్నారు.

# నేడు విపశ్యన ధ్యాన పరిచయ కార్యక్రమం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలోని అంతర్జాతీయ విపశ్యన ధ్యాన కేంద్రంలో నేడు విపశ్యన ధ్యాన పరిచ య కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు విపశ్యన ధ్యా న పరిచయ కార్యక్రమంకు సంబంధించిన కరపత్రాలను జిల్లా జడ్జి సునీత కుంచాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.విజయ్ భాస్కర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో శాస్త్రీయతతో కూడిన ధ్యానం పూర్తిగా ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ధ్యానం ద్వారా ఏకగ్రత, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం, స్వీయ ముక్తికి మార్గం, నిజమైన శాంతి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేటి ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 3గంటల నుంచి 8గంటల వరకు ఒక్కొక్కరికి ఒక గంట సమయం కేటాయించి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యవధిలో ధ్యాన కేంద్ర సందర్శన, సందేహ నివృత్తి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యాన్యాన్ని శాస్త్రీయ పద్దతిలో నేర్చుకొని, ఆరోగ్యమైన, ఆనందమయ జీవితానికి బాటలు వేసుకోవాలనిక కోరారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద (భిక్ష) వితరణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. స్థానిక నీరుకుల్ల రోడ్డులో గల శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో అయ్యప్ప స్వాములకు మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి అయిల రమేష్ రాధా దంపతులు వారి కుమారుడు గోకుల్ బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అయిల రమేష్ లు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల అయ్యప్ప దేవాలయంలో జనవరి మాసం వరకు నిత్య అన్న ప్రసాధం (బిక్ష) కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, భక్తులు అయ్యప్ప స్వాములు భిక్ష ఏర్పాటు చేసేవారు దేవాలయంలో సంప్రదించాలని కోరారు, రానున్న రోజుల్లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తామన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ (భిక్ష) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్బు బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, కోశాధికారి అల్లం సత్యనారాయణ ముఖ్య సలహాదారులు మిట్టపల్లి మురళీధర్ గురుస్వామీ, ఉపాధ్యక్షులు టి.కే. ప్రభాకర్, నాగుల కుమారస్వామి, ఆరేపల్లి రత్నం కమిటీ బాధ్యులు లెక్కల గంగాధర్, సముద్రాల విష్ణు, దుగ్యాల సంతోష్ రావు, టి.కే. తిరుపతి, చేపూరి రవీందర్, గరిగే శ్రీనివాస్, నల్లవెల్లి సతీష్, డాక్టర్ రామిడి శ్రీనివాస్, పిడుగు పోచాలు, ఎల్లే శాంతయ్య, టి.కే.రాజు, వేగోళం శంకర్ గౌడ్, కొయ్యడ చిరంజీవి, చిన్నాల రమేష్, ఆరెపల్లి ప్రవీణ్, రామిడి రవీందర్, తాండ్ర శ్రీధర్, బండారి సూర్యం, వెంకటేష్, గెల్లు మనోహర్ పాల్గొన్నారు.